ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 13.03.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉభయ సభలను ఉద్దేశించి నిన్న గవర్నర్ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఈ రోజు శాసనసభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రవేశ పెట్టారు.
2. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనతో వాటిల్లే నష్టాలపై చర్చించేందుకు ఈ నెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తమిళనాడు ప్రభుత్వం ఆహ్వానించింది.
3. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ నిర్మాణం కోసం ముఖ్మమంత్రి రేవంత్ రెడ్డి ఛైర్మన్‌గా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.
4. ముంబైలో మే నెలలో జరిగే WAVES-2025 సదస్సులో భాగంగా కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రపంచ స్థాయి ప్రతినిధులతో సమావేశమవుతారు.

-------------------

**Assembly:**

రాష్ట్ర అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి నిన్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనసభ ఈ రోజు చర్చ చేపట్టింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా వేముల వీరేశం తీర్మానాన్ని బలపరిచారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ఏడాది గా కాంగ్రెసు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ చర్యలను గవర్నర్ తన ప్రసంగంలో వివరించారని హర్షం వ్యక్తం చేశారు. వివిధ రంగాలలో ప్రజానుకూల అభివృద్ధి చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేచటానికి ప్రభుత్వం చొరవ తీసుకుందని, దాదాపుగా అన్ని హామీలనూ నెరవేర్చినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం రైతులకిచ్చిన రాయితీలు, కల్పించిన ఉపాధి అవకాశాలు, సంక్షేమానికి ఇచ్చిన ప్రాధాన్యతను గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్ఫుటంగా పేర్కొన్నారని ఆది శ్రీనివాస్ అన్నారు

**(Soundbyte- ఆది శ్రీనివాస్)**

వేముల వీరేశం తీర్మానాన్ని బలపరిస్తూ, గత BRS ప్రభుత్వం పథకాలను కార్యక్రమాలనూ ఓటు బ్యాంకు దృష్టితో అమలుచేసిందని ఆరోపించారు. మూసీ నది ప్రక్షాళన కోసం తమ ప్రాంత ప్రజలు దీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్నారని, ఈ అంశాన్ని గవర్నర్ ప్రస్తావించి, ప్రాధ్యతను తెలియజేశారనిపేర్కొన్నారు.

BRS సభ్యులు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీర్మానంపై మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగం వాస్తవాలను ప్రతిబింబించలేదని ఆరోపించారు. గవర్నర్ ప్రసంగం మొత్తం ప్రభుత్వ ప్రకటనలా ఉందని విమర్శించారు. ఒక దశలో గవర్నర్ ప్రసంగం తెలుగు పత్రంపై కూడా మాజీ మంత్రి విమర్శలు చేశారు. దీంతో అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్రవాగ్వివాదం నెలకొంది. కాగా, శాసన సభ విరామం అనంతరం చర్చ కొనసాగుతుంది.

**MSL**

----------------------

**సీఎం-తమిళనాడు సీఎం**

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనతో వాటిల్లే నష్టాలపై చర్చించేందుకు ఈ నెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆహ్వానించారు. ఈ మేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డితో తమిళనాడు ముఖ్యమంత్రి తరఫున ఆ రాష్ట్ర మంత్రి టి.కె.నెహ్రూ ఆధ్వర్యంలోని డీఎంకే పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది. Irయోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టం చర్చించేందుకు ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులతో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ

నెల 22న సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశానికి హాజరు కావాలని స్టాలిన్ కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించినట్లు తెలిపారు.

**-----------(సీఎం బైట్)------------**

**పీఎస్**

--------------------------------

**బూర్గుల జయంతి**

ఈ రోజు హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు 126వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. హైదరాబాద్ జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద ఉన్న బూర్గుల రామకృష్ణారావు విగ్రహానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**(డెస్క్)**

--------------------------

**బ్రేక్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఎక్స్ హ్యాండిల్ @ Air news _hyd ను ఫాలో అవ్వండి. AIR NEWS HYDERABAD యూట్యూబ్ ఛానల్‌ను సబ్‌స్క్రైబ్ చేయండి.

-------------------------

**ఐఐటీ హైదరాబాద్**

క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్స్ లో సంగారెడ్డి జిల్లాలోని హైదరాబాద్ ఐఐటికి ఆరు విభాగాలలో ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. క్యూఎస్(QS) 2025 ర్యాంకింగ్స్ ప్రకారం, ఐఐటీ హైదరాబాద్ దేశంలోని పది అత్యుత్తమ సాంకేతిక విద్యాసంస్థల్లో ఒకటిగా నిలిచింది. ఆరు విభాగాలలో ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల జాబితాలో స్థానం దక్కింది.

**(పీటీసీ, సంగారెడ్డి)**

-----------------------

**కామారెడ్డి-మహిళా సంఘాలు**

కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయాలనే ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా కామారెడ్డి జిల్లా ముందు వరుసలో ఉందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ తెలిపారు. ఇందులో భాగంగా ఓ మహిళా సంఘం సభ్యురాలికి సంచార చేపల విక్రయ కేంద్రం-మొబైల్ ఫిష్ ఔట్‌లెట్‌ను మంజూరు చేసి ప్రారంభించామని, మరో రెండింటి కోసం ప్రతిపాదనలు పంపామని సురేందర్ తెలిపారు.

**----------బైట్ సురేందర్----------**

**(PTC – కామారెడ్డి)**

-----------------------------

**WAVES-DELHI EVENT**

ముంబైలో మే నెలలో జరిగే ప్రపంచ దృశ్య శ్రవణ, వినోద సదస్సు WAVES-2025 లో భాగంగా విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రపంచ స్థాయి ప్రతినిధులతో సమావేశమవుతారు.  సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ తో పాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కూడా ఈ సదస్సులో పాల్గొంటారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న మీడియా, వినోద రంగాలను WAVES ద్వారా ప్రపంచ స్థాయిలో ఏకీకృతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.  WAVES సదస్సు తొలి దఫా సమావేశం  మే 1 నుంచి 4వ తేదీ వరకు ముంబైలో జరగుతుంది. ఈ కార్యక్రమంలో వంద మందికి పైగా రాయబారులు, హైకమిషనర్లు పాల్గొంటారు.

**NSD**

----------------------

**వాతావరణం**

రానున్న వారం రోజుల్లో రాష్ట్రంలో పొడి వాతావరణం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉదయం సమయంలో అక్కడక్కడ  పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. రాబోయే 3 రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 2 నుంచి 3°C పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**(డెస్క్)**

----------------------

**కరీంనగర్-కలెక్టర్**

వివిధ రాష్ట్రాల నుంచి కరీంనగర్ జిల్లాకు వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ప్రత్యేక బోధన అందిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటుక బట్టి కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ చదువుతున్న సుమారు 50 మంది కార్మికుల చిన్నారులతో మాట్లాడి వారికి ఇస్తున్న ఆహారం, బోధన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు.

**(పీటీసీ, కరీంనగర్)**

-----------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు  వింటారు.

---------------------